క్లుప్తంగా

నేడు మిర్యాలగూడలో సినీ స్వరాభిషేకం

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని రామచంద్రాగూడెం ఐఎంఏ భవనంలో ఆదివారం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, అక్కినేని నాగేశ్వర్‌రావు స్మృతిలో సినీ స్వరాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళావేదిక నిర్వాహకులు ఏలె సత్యనారాయణ, జె.శ్రీనివాసాచారి, ఎం.సత్యనారాయణచారి, కందుకూరి సుదర్శన్, మురళీధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను శనివారం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెలలో అక్కినేని నాగేశ్వర్‌రావు జయంతి, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి ఉన్నందున వారి జ్ఞాపకార్థం అక్కినేని నటించిన సినిమాలు, బాలు పాడిన పాటలను ఆలపించనున్నట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి గాయని, గాయకులు హాజరవుతున్నారని, ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం రాత్రి 7:30 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

28న మెగా లోక్ అదాలత్

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 28వ తేదీన మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు టూటౌన్ సీఐ నాగార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిమినల్ కేసులతో పాటు డ్రంక్‌అండ్ డ్రైవ్, పిట్టి కేసులు ఉన్నవారు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకుని, డబ్బులతో పాటు సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు.

ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి

చందంపేట : ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ, రంగారెడ్డి కార్గో ఇన్‌చార్జ్ రవీందర్, నల్లగొండ సేల్స్ స్ట్రీమ్ శ్యాంకుమార్, నేరెడుగొమ్ము కార్గో ఏజెంట్ బిచ్చునాయక్‌లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మారుమూల మండలమైన నేరెడుగొమ్ము మండల ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న చేయూత సభ్యులు

డిండి: మండల కేంద్రానికి చెందిన ఎడ్ల మాధవ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. పట్టణానికి చెందిన డిండి యువత చేయూత ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకం వెంకటేష్, ఏటి.కృష్ణ, పున్న దినేష్, చింతపల్లి నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ హాస్టల్ తనిఖీ

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని ఎస్టీ బాలుర వసతిగృహాన్ని ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో వార్డెన్‌తోపాటు సిబ్బంది లేకపోవడంతో ఎంపీడీఓ వార్డెన్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వ్యాప్తించందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పీఆర్టీయూ సాగర్ అర్బన్ శాఖ కమిటీ ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యదర్శి, అధ్యక్షుడు

నాగార్జునసాగర్ : పీఆర్టీయూ టీఎస్ నాగార్జునసాగర్ అర్బన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా వట్టిపల్లి అంజయ్య, వరలక్ష్మీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పైలాన్‌కాలనీలోని ఆదర్శ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, అసోషియేట్ అధ్యక్షుడిగా ప్రసాద్, మహిళాకార్యదర్శిగా గగనేశ్వరీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం శేషు, సీనియర్ నాయకులు భిక్షంగౌడ్, మేకల జాన్‌రెడ్డి, వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దవూర మండల అధ్యక్షులు దండవీరారెడ్డి, అసోషియేట్ అధ్యక్షులు పాపిరెడ్డి, మాజీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాశ్, లక్ష్మా, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

చందంపేట : ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. శనివారం మండలంలోని ముర్పునూతల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. కోరుట్లలో ప్రాథమిక పాటశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద.. పరిష్కారమే లేదా!

- వాహనదారులపై దాడి చేస్తున్న శునకాలు
- గాయాల పాలవుతున్న చిన్నారులు, పెద్దలు
- నియంత్రించాలని వేడుకుంటున్న ప్రజలు



చింతపల్లిలో రోడ్డుపై తిరుగుతున్న వీధి కుక్కలు

చింతపల్లి : గ్రామాల్లో వీధి కుక్కలు, స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ చిన్న పిల్లలు, ఒంటరిగా వెళ్తున్న, వాహనదారులపై, దాడి చేస్తున్నాయి. కుక్కల బెడదతో ఉదయం వేళ్లలో, మార్నింగ్ వాక్‌కు వెళ్లే వారు సైతం తీవ్ర భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కలు, పిచ్చికుక్కల దాడులలో ప్రజలు తీవ్రంగా గాయపడుతున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. వీధుల వెంట దర్జాగా తిరుగుతున్న ఈ కుక్కలను నియంత్రించేందుకు పంచాయతీ స్పెషలాఫీసర్లు, కార్యదర్శులు చొరవ చూపడం లేదు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ పాలకవర్గాలు కూడా లేకపోవడంతో గ్రామాలలో నెలకొన్న కుక్కల బెడదను నియంత్రించే వారు కరువయ్యారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని కురుమేడు, వింజమూరు, నసర్లపల్లి, మాల్ వెంకటేశ్వర్ వీటి నగర్ తో పాటుతదితర గ్రామాలలో వీధి కుక్కలు చెలరేగి పోతున్నాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ వీధి కుక్కల బెడద ఉంది. వందల సంఖ్యలో పిచ్చి కుక్కలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. బైక్‌పై వెళ్తున్న వారిని కుక్కలు వెంబడించి మరీ కరుస్తున్నాయి. కుక్కలు వెంట పడుతుండటంతో వేగంగా బైక్ పై వెళ్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజల పైననే కాకుండా అనేక గ్రామాల్లో గొర్రెలపై దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. దీంతో గొర్రెలకాపరులు నష్టపోతున్నారు. రాత్రి సమయాల్లో వాహనదారుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రధాన రహదారుల పై కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కుక్కలబెడద నుంచి తమను రక్షించాలని వివిద గ్రామాల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులనువేడుకుంటున్నారు.

యాంటి రేబీస్ టీకా వేసుకోవాలి



గ్రామాల్లో వీధి, పిచ్చి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, కుక్క కరిచిన 24 గంటల లోపు యాంటీ రేబిస్ టీకా వేయించుకోవాలి. కుక్క కరిస్తే పసుపు, కారం, మట్టి లాంటివి గాయం పైన పెట్టవద్దు. కుక్క గాయపర్చిన ప్రదేశం చుట్టూ సొల్లు వైరస్ సబ్బు పెట్టి శుభ్రం చేయాలన్నారు. కుక్క కర్చిన బాధితులు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించాలి.

\- శ్రీదేవి, మండల వైద్యాధికారి

ఘనంగా గురజాడ జయంతి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని నేతాజీ హైస్కూల్‌లో శనివారం అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా గురిజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ గురిజాడ అప్పారావు రచనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దాసరాజు జయరాజు, చేగోండి మురళియాదవ్, పాఠశాల ఉపాధ్యాయునీలు, ఉపాధ్యాయులు భిమ్లా, సూరి, అలివేలు, సునిత, కళ్యాణి, జబిన్, నందినిలతో పాటు విద్యార్థులు తదితరులున్నారు.



గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఓటర్ల జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్

మిర్యాలగూడ : ఓటర్ల జాబితాను బీఎల్‌ఓలు పకడ్బందీగా చేపట్టాలని సబ్‌కలెక్టర్ అమిత్‌నారాయణ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18ఏళ్లు నిండిన వారిని ఓటరు లిస్టులో చేర్చాలని, స్థానికంగా లేని వారి ఓట్లను, మృతిచెందిన వారి ఓట్లను తొలగించాలన్నారు. ఇంటింటి సర్వేను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆయా మండలాల తహసీల్దార్లు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు



మిర్యాలగూడ టౌన్: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఉపాధ్యాయులు అకింత భావంతో పని చేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని మండల విద్యాశాఖాధికారి ఎం. బాలాజీనాయక్ అన్నారు. శనివారం స్థానిక గాంధీ పార్క్ పాఠశాలలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణ శాఖ అధ్యక్షులుగా మునగాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనుముల సైదిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు షబీబా, డి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా నాగలక్ష్మి, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా లక్ష్మిబాయి, లక్ష్మి, శ్రీనివాస్‌లు ప్రమణాస్వీకారం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్, విజయకుమారీ, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు యాదగిరిరెడ్డి, దస్తగిరి, రమణాచారి, పాఠశాల హెచ్‌ఎం కురవ, నాయకులు అరుణ, జానయ్య, జయంతి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, ఇందిర, గురులక్ష్మి, జ్యోతి, మరియమ్మ, హరిక, శ్రీనివాస్, నిర్మల ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

పెద్దవూర : నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడి అవార్డు అందుకున్న మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ధీరావత్ బాలోజీని శనివారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నందుకు గాను భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ ఉత్తమ అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, కృష్ణ, షబ్బీర్, సంధ్య, శ్రీనునాయక్, సైదులు, శాంతి, రామయ్య, జ్యోతి, విజయ్, నాగేందర్, రాము పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

చింతపల్లి : యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నాంపల్లి సీఐ నవీన్ అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ (మాల్) జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ప్రణాళికతో ముందుకెళ్లలన్నారు. నవ సమాజ స్థాపన కోసం విద్యార్థులు యువత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అధ్యాపకులు సీఐ నవీన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెల్లం పాండు రంగారావు, ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం .అన్వర్, గోపాల్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ నవీన్ కుమార్

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే సమాచారం అందించండి



బస్టాండ్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం పోలీసులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా, మహిళలను వేధించినా షీ టీం పోలీసులకు సమాచారం అందించాలని షీటీం ఏఎస్‌ఐలు తబిత, లకుమళ్ల భిక్షం కోరారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో షి టీం ఆధ్వర్యంలో ప్రయాణికులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు మహిళలు, మరో వైపు బాలికల భద్రత కోసం నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ, షీ టీం ఇన్‌చార్జ్ సైదులు పర్యవేక్షణలో షీటీం అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రధానంగా మహిళలు, బాలికలకు వేధింపులకు గురి చేస్తే డయల్ 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది గోపనబోయిన శ్రీనివాస్, పరమేశ్‌లతో పాటు డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు ఉన్నారు.

ఆర్గానిక్ వ్యవసాయంతో అధిక దిగుబడి

నల్లగొండ టూటౌన్ : ఆర్గానిక్ వ్యవసాయం చేయడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గడంతోపాటు అధిక దిగుబడి వస్తుందని ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆర్గనైజర్ అక్కెనపల్లి కిరణ్ అన్నారు. శనివారం నల్లగొండ పట్టణం ఆర్జాలబావిలో నిర్వహించిన ఆర్గానిక్ వ్యవసాయ సదస్సులో రైతులకు ఆర్గానిక్ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ నిపుణుడు రామానుజ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో ద్వితీయ బహుమతి



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో శాస్త్ర స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ పి. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ స్కూల్ గేమ్స్‌లో అండర్ -14 విభాగంలో బాలురకు ద్వితీయ బహుమతి సాధించారని తెలిపారు. శనివారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ఎం. బాలాజీనాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డితో పాటు ఆ పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల చైర్మన్ ఎం. చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డిమోహన కృష్ణ, సింధు, పీఈటీ జగన్ తదితరులున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



అడవిదేవులపల్లి : గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ

హాలియా : కిశోరబాలికలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. శనివారం అనుముల మండలంలోని చింతగూడెం, యాచారం, కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. . ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ సరిత, గౌసియా బేగం, యమున, సుచరిత, జానీ బేగం, వజ్రమ్మ, నాగజ్యోతి, పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కిశోర బాలికలు రక్త హీనత బారిన పడకుండా జాగ్రత్తపడాలని దామరచర్ల సీడీపీఓ చంద్రకళ, తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. శనివారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వరలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి, ఎపీఎం శేషయ్య, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, తదితరులున్నారు.

నాగార్జునసాగర్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆదర్శ ప్రభుత్వ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం శేషు పేర్కొన్నారు. సెప్టెంబర్1, 30వ తేదీ వరకు జరుగుతున్న పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

నాగార్జునసాగర్ : స్థానిక మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో శనివారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 250మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 40మందికి కంటి అద్దాలు అవసరమైనట్లుగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ గాయత్రి, ఆర్‌బీఎస్‌కె డాక్టర్ రాంబాబు, ఎస్.ప్రకాష్, లలిత, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరుశాతం పెంచేలా కృషి చేయాలి

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృషిచేయాలని పాఠశాల హెచ్‌ఎం డి.ధర్మనాయక్, ఏఏపీసీ చైర్మన్ భవాని అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులందరు కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, కృష్ణాకాంత్‌నాయక్, తావూర్య, సంతోష్, అనితజ్యోతి, ధరలక్ష్మి, అశ్వీని, స్పందన, కరుణాకర్, వెంకట్రాంరెడ్డి, బేబి రాణి, కాంతయ్య, రేణుక పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శనీయం



మిర్యాలగూడ : లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



దేవరకొండ : కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



హాలియా : కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



హాలియా : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ : చేనేత పితామహుడు, స్వాతంత్ర్య సరయోధుడు, తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సాగర్ రోడ్డులో డీసీసీ అధ్యక్షులు కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించిన లక్ష్మణ్‌బాపూజీని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

హాలియా : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితంగా ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం హాలియా పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు నరేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సలహాదారు ఆంజనేయులు, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంఘం, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, యువజన ప్రధాన కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, సైదులు, డాక్టర్ సుర్యానారాయణ, సైదులు, రమేష్‌వ రాము, లక్ష్మినారాయణ, రాములు, బాలస్వామి, మధు, గణేష్ పాల్గొన్నారు.

దేవరకొండ : బీసీసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, చొల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళి, కృష్ణాచారి, శ్రీనివాసులు, వీరయ్య, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధనావత్ ప్రకాశ్ నాయక్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ జవహర్ లాల్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన బాలుర వసతి గృహం అద్దె గృహంలో నడుస్తున్నందున సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాకుండా మధ్యలోనే నిలిచిపోతున్నాయన్నారు. గిరిజన బాలుర గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి అయితే 500 మంది విద్యార్థులకు ఎంతో వెసులుబాటు ఉంటుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సేనా జిల్లా ఉపాధ్యక్షులు ధనావత్ సచిన్‌నాయక్, మండల నాయకులు సంతోష్‌నాయక్, బాలునాయక్, రమణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న డీఈఓ భిక్షపతి

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 14, 15తేదీల్లో హైదరాబాద్‌లోని హకీంపేటలో నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ టోర్నిమెంట్‌లో మిర్యాలగూడ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు అత్యంత ప్రతిభ కనబర్చారు. ఉమ్మడి జిల్లా నుంచి పాల్గొన్న వీరు ఈ టోర్నిమెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అదే విధంగా ఈ టీం నుండి ముగ్గురు బాలికలు నేషనల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం ఎస్. విజయకుమారి తెలిపారు. అక్టోబర్ నెలలో హరియాణలో నిర్వహించనున్న టోర్నమెంట్‌లో వీరు పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను డీఈఓ భిక్షపతి, ఎంఈఓ బాలాజీనాయక్, పాఠశాల పీడీ ఇందిరా, సావిత్రీ, తదితరులు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవూర : మండలంలోని చింతపల్లి తండాకు చెందిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్ తల్లి ఝుంకా అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఏబీబీఎస్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డిలు ఝుంకా మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జెల లింగారెడ్డి, కర్ర బ్రహ్మానందరెడ్డి, నడ్డి లింగయ్య, కంచర్ల సత్యనారాయణరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, మునిరెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సుందర్‌నగర్‌కు చెందిన చెరుకుపల్లి ఎల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిమల్లు గౌతంరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన వెంట హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, కార్మికులు సోములు, సురేందర్, శివ, మల్లయ్య, క్రాంతి, బాలకృష్ణ, ఎల్లయ్య, సతీష్ పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న హెచ్‌బీటీ టీచర్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మలికంటి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ పోస్టుకు విద్యార్హత ఎమ్మెస్సీ (బీఈడీ) ఉండాలని, 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు సివిల్ సబ్జెక్ట్ బోధించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 24వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తులను మోడల్ స్కూల్‌లో సమర్పించాలని తెలిపారు.

ప్రజలు భాగస్వాములు కావాలి

దేవరకొండ : స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని ఎస్‌పీఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ మిషన్‌ను ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా స్వచ్ఛత హీసేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేవరకొండ మున్సిపాల్టీని పరిశుభ్రతకు మారుపేరుగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఇళ్లల్లోని తడి,పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.